క్లుప్తంగా

నేడు, రేపు కృష్ణాష్టమి వేడుకలు

చిత్తూరు రూరల్‌: నగరంలోని హైరోడ్డు, చర్చివీధి, గిరింపేటలోని శ్రీకృష్ణ మందిరాల్లో బుధ, గురువారాల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే కన్ని కాపురం, వరదరాజులపల్లె, నరిగపల్లె, నాయనిచెరువు, జెర్రిపడుగులో అప్పుడు వేడుకలను ఉత్సంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు. రెండు రోజులపాటు రాత్రి వీధి నాటక ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు.

మాతాశిశు సంరక్షణే ధ్యేయం



మాట్లాడుతున్న ఆరోగ్య విద్యాధికారి

చిత్తూరు రూరల్‌: మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా ఆశావర్కర్లు పనిచేయాలని ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్‌ స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని అర్బన్‌ హెల్త్‌ సెంటర్‌లో ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆశావర్కర్ల విధివిధానాలను వివరించారు. కార్యక్రమంలో డెమో జయరాముడు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం



బాధితుడికి నగదు అందిస్తున్న పార్థసారధినాయుడు

చిత్తూరు రూరల్‌: నగరంలోని వన్నియర్‌బ్లాక్‌కు చెందిన మునిరత్నం నాయక్‌ అనే కిడ్నీ బాధితుడికి పార్థసారధినాయుడు అనే దాత మంగళవారం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. మునిరత్నానికి రెండు కిడ్నీలు దెబ్బతినడంతో తిరుపతిలో డయాలసిస్‌ చేయించుకుంటున్నాడు. ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని పార్థసారధినాయుడు తన వంతు సాయం చేశారు.

ఇంటి వద్దకే వైద్యం

ఐరాల: ఇంటి వద్దకే మెరుగైన వైద్యసేవలందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్‌ కాన్సెప్ట్‌ ప్రవేశపెట్టిందని పీహెచ్‌సీ డాక్టర్‌ పూర్ణిమ తెలిపారు. మంగళవారం మండలంలోని గుండ్లపల్లెలో ఫ్యామిలీ డాక్టర్‌ కార్యక్రమంలో భాగంగా 70 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్‌ వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. మంచానికి పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్యస్థితిగతులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్త్‌ అసిస్టెంట్‌ సుధాకర్‌ పాల్గొన్నారు.

నేడు అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చిత్తూరు రూరల్‌: స్థానిక ఈశ్వరగుడివీధిలోని అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు శ్రీకాలభైరవ ట్రస్టు నిర్వాహకుడు వెంకటేష్‌ తెలిపారు. రాత్రి 7 గంటలకు శ్రీకృష్ణస్వామి పూజలు, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.

పరిశ్రమల వ్యర్థాలతో చెరువు కలుషితం

చిత్తూరు కలెక్టరేట్‌: సీకేపల్లెలోని గుజ్జు పరిశ్రమ వ్యర్థాలతో చెరువు జలాలు కలుషితమవుతున్నాయని గుడిపాల మండలం శ్రీరంగంపల్లె ఎస్సీ కాలనీ వాసులు వాపోయారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ వ్యర్థాలు చెరువులో కలవడడంతో నీటి రంగు మారిపోయిందని, చేపలు సైతం మృతి చెందుతున్నాయని తెలిపారు. చెరువులోని బోరు నుంచి సరఫరా అయ్యే నీటిని గృహ అవసరాలకు వినియోగిస్తున్నామని, దీంతో చర్మ సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు విచారించి న్యాయం చేయాలని కోరారు.

విరిగిన విద్యుత్‌ స్తంభం



రోడ్డుపై పడిన విద్యుత్‌ స్తంభం

గుడిపాల: మండలంలోని ముత్తువాళ్లూరులో మూడు రోజుల క్రితం ఓ విద్యుత్‌ స్తంభం విరిగి రోడ్డుపై పడిపోయింది. దీంతో గ్రామంలో విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తాగునీటికి కూడా గ్రామస్తులు ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. దీనిపై విద్యుత్‌శాఖ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా మామూళ్లు అడుగుతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించకుంటే సబ్‌స్టేషన్‌ ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

ఉత్తమ గురువులతోనే ఉన్నత సమాజం

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు
- పలువురు టీచర్లకు సత్కారం



బంగారుపాళెం: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు తదితరులు

బంగారుపాళెం : ఉత్తమ గురువులతోనే ఉన్నత సమాజ నిర్మాణం సాధ్యమని ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు తెలిపారు. మంగళవారం బంగారుపాళెం మండల పరిషత్‌ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భావి పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి విద్యారంగానికి ప్రోత్సాహం అందిస్తున్నారని కొనియాడారు. వైఎస్‌ ఎంపీపీ శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ, సామాన్య కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్‌ ఉపాధ్యాయుడిగా ప్రస్థానం ప్రారంభించారని, అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి స్థాయి చేరుకున్నారని వెల్లడించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ అడుగుజాడల్లో ప్రతి ఉపాధ్యాయుడు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్‌ రామచంద్రారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్‌, ఇన్‌చార్జి తహసీల్దార్‌ అనిల్‌కుమార్‌, ఎంఈఓలు నాగేశ్వర్‌రావు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

సీనియర్‌ టీచర్‌కి సన్మానం

బంగారుపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాధాకృష్ణను మంగళవారం సహోపాధ్యాయులు సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ సేవలను కొనియాడారు.



రాధాకృష్ణను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



ఐరాల: మాట్లాడుతున్న ప్రిన్సిపల్‌ రెడ్డిరామరాజు

ఐరాల: ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ ఆదర్శనీయులని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల ప్రిన్సిపల్‌ రెడ్డిరామరాజు కొనియాడారు. మంగళవారం కళాశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్‌ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్‌ మాట్లాడుతూ విద్యార్థుల్లో అజ్ఞానాన్ని పారదోలి, విజ్ఞానజ్యోతిని వెలిగించేవాడే గురువు అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. అనంతరం అధ్యాపకులను సన్మానించారు.



యాదమరి: ఉపాధ్యాయులను సత్కరించిన స్థానిక నేతలు

యాదమరి: ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రుక్మిణి, ప్రసాద్‌, వైఎస్సార్‌సీపీ నేత మనోహర్‌ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కాశిరాళ్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.

తవణంపల్లె : స్థానిక ఎమ్మార్సీలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఎంఈఓ–1 హేమలత, ఎంఈఓ–2 త్యాగరాజులు రెడ్డి, శంకరయ్య, ఎంపీడీఓ అబ్దుల్‌కలాంఆజాద్‌ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని, నేటి విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉంటుందని వెల్లడించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంఈఓ శంకరయ్య, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ హరిరెడ్డి, నాయకులు ప్రకాష్‌బాబురెడ్డి, మధుకుమార్‌ పాల్గొన్నారు.



తవణంపల్లె: ఎంఈఓ శంకరయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు



యాదమరి: కాశిరాళ్ల హైస్కూల్లో మొక్కలతో ఉపాధ్యాయులు

వ్యవహారశైలి మారకుంటే ధర్నా

చిత్తూరు రూరల్‌: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల విషయంలో డీఈఓ వ్యవహారశైలి మారకుంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం హెచ్చరించారు. మంగళవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. గురు పూజోత్సవానికి ఎంపిక చేయడంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందన్నారు. దీనిపై డీఈఓని సంప్రదిస్తే కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీఈఓ కార్యాలయ సిబ్బంది అవినీతిపై గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు లేవని మండిపడ్డారు. ఈ విషయాన్ని రీజనల్‌, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ ఉద్యోగులను సస్పెండ్‌ చేస్తామని డీఈఓ బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుల్‌ మణి, జిల్లా గౌరవాధ్యక్షుడు టి. చిన్నస్వామి, జిల్లా అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌, ఆదనపు వల్లివర్శి ప్రభు కుమార్‌, ఉపాధ్యక్షులు షణ్ముగం, నాగరాజు, కుమార్‌ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వినాయకం

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా సుబ్రమణ్యం

బంగారుపాళెం : వైఎస్సార్‌సీపీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా వెలుతురుచేను సర్పంచ్‌ సుబ్రమణ్యం నియమితులయ్యారు. మంగళవారం ఈ మేరకు ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నందుకే సుబ్రమణ్యాన్ని నియమించినట్లు తెలిపారు. సుబ్రమణ్యం మాట్లాడుతూ, పదవికి ఎంపిక చేసిన ఎమ్మెల్యే, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్‌ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైఎస్‌ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌, వైఎస్సార్‌సీపీ జిల్లా సేవాదళ్‌ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, కార్యదర్శి రఘుపతిరాజు, యూత్‌ ఉపాధ్యక్షుడు మహేంద్ర, బీసీ నాయకుడు దొరస్వామి పాల్గొన్నారు.



సుబ్రమణ్యానికి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు తదితరులు

మల్బరీ సాగుపై అవగాహన

గుడిపాల : మండలంలోని మరకాలకుప్పం ఆర్బీకేలో మంగళవారం పట్టు పరిశ్రమశాఖ జేడీపీ శోభారాణి మల్బరీ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పట్టు పురుగుల పెంపకం, పంట మార్కెటింగ్‌కు అవసరమైన సూచనలను అందించారు. పట్టుపురుగుల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, ఎకరాకు రూ.18,750 మంజూరు చేస్తోందని వెల్లడించారు. 20 అడుగుల వెడల్పుతో 50 అడుగుల పొడవు గల షెడ్డు నిర్మాణానికి రూ.3 లక్షల సబ్సిడీని అందిస్తోందని వివరించారు. ఆసక్తి కలిగిన రైతులు ఆయా ఆర్బీకేల్లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకుడు మోహన్‌బాబు, ఏఓ మాధవి, సెరి కల్చర్‌ అసిస్టెంట్‌ ప్రమీల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేడీపీ శోభారాణి

అంగన్‌వాడీల్లో 'పోషణ్‌ మహోత్సవ్‌'

చిత్తూరు అర్బన్‌ : నగరంలోని 39వ డివిజన్‌ పీహెచ్‌వాడలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ్‌ మహోత్సవ్‌ నిర్వహించారు. మేయర్‌ ఎస్‌. అముద చేతులమీదుగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైఎస్సార్‌ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. మేయర్‌ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యరక్షణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం స్థానిక వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న మేయర్‌ అముద

సమస్యలపై అవగాహన అవసరం

పూతలపట్టు: మహిళా పోలీసులు తమకు కేటాయించిన పంచాయతీల్లో సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్‌ఐ సురేష్‌ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గంజాయి విక్రయాలపై వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను తక్షణమే తెలియజేయాలని కోరారు. ఎలాంటి తప్పు జరుగుతున్నా వెంటనే అడ్డుకునేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సురేష్‌

అర్హులందరికీ పింఛన్లు



పింఛన్‌ పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ తదితరులు

తవణంపల్లె : మండలంలోని అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ అబ్దుల్‌ కలాం ఆజాద్‌ తెలిపారు. మంగళవారం మండల పరిషత్‌ కార్యాలయంలో నూతనంగా పింఛన్‌ మంజూరైన 246 మంది లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రెండో విడతలో మరింత మందికి పింఛను మంజూరు చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ హరిరెడ్డి, నాయకులు మధుకుమార్‌, ప్రకాష్‌బాబు రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణుల కోసమే తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌

తవణంపల్లె : గర్భిణులు, బాలింతల కోసమే ప్రభుత్వం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి తెలిపారు. మంగళవారం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు తప్పకుండా వాక్సిన్లు వేయించాలని ఆదేశించారు. గర్భిణులు ప్రసవ సమయంలో 108 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైరిస్క్‌ గర్భిణులు 104 వాహనం వినియోగించుకోవాలని సూచించారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ వర్కర్లకు స్పష్టం చేశారు. పీహెచ్‌సీలో ప్రతి నెలా 10 మంది గర్భిణులకు సాధారణ కాన్పులు చేయించాలని ఆదేశించారు. అనంతరం వెల్లెపల్లి, పట్నంలో ఫ్యామిలీ డాక్టర్‌ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ శిరీష, డాక్టర్‌ దాత్రేయదరి, డాక్టర్‌ ప్రియాంక, డాక్టర్‌ మోహన్‌రెడ్డి, డాక్టర్‌ వినయ్‌కుమార్‌, పీహెచ్‌ఎన్‌ భారతి, హెల్త్‌ సూపర్‌వైజర్లు రాజశేఖర్‌, నిర్మలమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి

మున్సిపల్‌ ఇంజినీర్‌గా గోమతి



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గోమతి

చిత్తూరు అర్బన్‌: మున్సిపల్‌ కార్పొరేషన్‌ ఎగ్జిక్యూటివ్‌ ఇంజినీర్‌గా టీపీ గోమతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి మున్సిపల్‌ కార్పొరేషన్‌లో డీఈఈగా పనిచేస్తున్న ఉద్యోగోన్నతిపై ఆమె చిత్తూరు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మర్యాదపూర్వకంగా మేయర్‌ అముద, కమిషనర్‌ అరుణను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

విశ్రాంత దఫేదార్‌ మృతి

చిత్తూరు కలెక్టరేట్‌ : ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో దఫేదార్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఏకే రఘుపతి(69) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గతంలో పలువురు జాయింట్‌ కలెక్టర్లు, డీఆర్‌ఓల వద్ద దఫేదార్‌గా పనిచేసి ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన అంత్యక్రియలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరుపతిలో నిర్వహించనున్నట్లు కుటుంబీకులు వెల్లడించారు.



రఘుపతి (ఫైల్‌)

ఇంకుడు గుంతలు తప్పనిసరి

పూతలపట్టు: ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంకుడు గుంతలను సైతం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ గౌరి స్పష్టం చేశారు. మంగళవారం తేనేపల్లె పంచాయతీలో జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంకుడు గుంతలకోసం ఆదనంగా రూ.4వేలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. పనులు పూర్తిచేసుకుంటే బిల్లులు ఖాతాల్లో జమ పుతాయని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్‌ డీఈ సుబ్రమణ్యం పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ గౌరి

కొత్త పింఛన్ల పంపిణీ

పూతలపట్టు: మండలంలోని వేపూతనపల్లెలో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు పార్టీ మండల కన్వీనర్‌ సుధాకర్‌రెడ్డి 8 మందికి పింఛన్‌ సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ప్రదీప్‌కుమార్‌, నాయకులు నిరంజన్‌రెడ్డి, వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ సత్యప్రభ పాల్గొన్నారు.



పింఛన్‌ అందిస్తున్న సుధాకర్‌రెడ్డి

ట్రాన్స్‌కోలో పూర్తయిన పనుల పరిశీలన

చిత్తూరు కార్పొరేషన్‌: ట్రాన్స్‌కో పరిధిలో పూర్తి చేసిన పనుల (క్లోజింగ్‌ వర్క్‌ఆర్డర్లు)ను క్వాలిటీ కంట్రోల్‌ ఈఈ ఆశీర్వాదం మంగళవారం పరిశీలించారు. చిత్తూరులోని మిట్టూరు సెక్షన్‌లో పరిధిలో 70 పనులు జరిగాయి. అందులో కొండమిట్ట, వేలూరురోడ్డు, ఎయిర్‌ టాప్‌లైన్‌, షావుకారుపేట, సీవీరోడ్డు ప్రాంతాల్లో జరిగిన 17 పనులను ఈఈ రాజేంద్రబాబుతో కలిసి ఈఈ పరిశీలించారు. ఆయన వెంట సబ్‌ ఇంజినీర్‌ శివ ఉన్నారు.



కొండమిట్టలో ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఈఈ ఆశీర్వాదం

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

- జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు

యాదమరి : కులమతాలు, పార్టీలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని మాదిరెడ్డిపల్లె సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. లబ్ధిదారులతో మమేకమైన సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతోందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని చెప్పారు. అవినీతికి తావు లేకుండా అత్యంత పారదర్శకంగా పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో సైతం జగనన్నకే మద్దతుగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌ చైర్మన్‌ ధనంజయరెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు, వైస్‌ ఎంపీపీలు రవీంద్రబాబు, హరనారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, నాయకులు నాగేశ్వర్‌ రెడ్డి, కబీర్‌ బాషా, శేఖర్‌, కరుణాకర్‌, పరంధామ గౌడ్‌, ఎంపీడీఓ శివరాజ్‌, ఎస్‌ఐ సుమన్‌ పాల్గొన్నారు.

రహదారి సమస్యపై స్పందన

యాదమరి నుంచి తమ గ్రామానికి వచ్చే రహదారి గుంతలమయంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేయించాలని మాదిరెడ్డి పల్లెవాసులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కొత్త రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.96కోట్లు విడుదల చేసిందని, టెండర్లు ఖరారు కాగానే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

నేడు తాళ్లమడుగులో..

మాదిరెడ్డి పల్లె సచివాలయ పరిధిలోని తాళ్లమడుగు, ఎంపీపీ కాలనీ, రామకృష్ణాపురంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శివరాజ్‌ తెలిపారు. ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు, జెడ్పీ వైస్‌ చైర్మన్‌ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్‌ తదితరులు హాజరు కానున్నట్లు వివరించారు.

వైద్యశిబిరంలో 60 మందికి పరీక్షలు

గుడిపాల: గుడిపాల గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్‌ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 60 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్‌ సందీప్‌ తెలిపారు. బీపీ, చక్కెర వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రశేఖర్‌, సింధూజ, సోనియా పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్‌ సందీప్‌

పాలాభిషేకం

రొంపిచెర్ల: మండలంలో కొత్తగా 262మందికి మంజూరు చేసిన పింఛన్లను మంగళవారం స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వ పాలనలో మండలంలోని సామాజిక పింఛన్లను నెలకు రూ.1.28 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇదే టీడీపీ పాలనలో అర్హులైనా పింఛన్లు ఇచ్చేవారు కాదని, జన్మభూమి కమిటీ సభ్యులు గతంలో వృద్ధాప్య పింఛన్లు తొలగించారని, అర్హులైన 14 మందికి పింఛన్లు ఇవ్వాలని కోర్టులు ఆదేశించినా ఇచ్చిన పాపాన పోలేదని గుర్తుచేశారు. జగనన్న పార్టీలకు అతీతంగా పింఛన్లు ఇస్తున్నారన్నారు. అనంతరం పింఛనుదారులు ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినారాయణ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, వైస్‌ ఎంపీపీ విజయశేఖర్‌, సర్పంచులు ఇబ్రహీంఖాన్‌, నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట్‌రెడ్డి, డాక్టర్‌ శ్రీనాథ్‌, కోటా వెంకటరమణ, సురేంద్రనాయుడు, నాగరాజ, హరిప్రసాద్‌రెడ్డి, యర్రంరెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్‌, మంత్రి పెద్దిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న వృద్ధులు